ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక


సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 292 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శనివారం 31 జనవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# ముగిసిన నామినేషన్ల గడువు

## భారీగా నామినేషన్లు వేసిన అభ్యర్థులు
## సాయంత్రం క్యూలో ఉన్న వారికి అనుమతి
## గజ్వేల్‌లో భారీ ర్యాలీ నిర్వహించిన ఎంపి రఘునందన్




**హైదరాబాద్, జనవరి 30 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. ఆఖరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నామినేషన్‌ల దాఖలుకు గడువు మగియగా.. అప్పటికే క్యూలైన్‌లలో ఉన్నవారు నామినేషన్‌లు వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్‌ల ఉపసంహారణకు ఫిబ్రవరి 3 వరకు గడువు విధించారు. కాగా ఫిబ్రవరి 11న రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరగనుంది. మొత్తం 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు ..మిగతా 2లో

# కెసిఆర్‌కు మరోమారు సిట్ నోటీసులు

## నందినగర్ ఇంట్లోనే విచారిస్తామని వెల్లడి
## ఆదివారం 3గంటలకు విచారణకు సిద్దంగా ఉండాలని నోటీస్
## న్యాయనిపుణులతో చర్చించి నోటీసులు ఇచ్చిన సిట్

**హైదరాబాద్, జనవరి 30 (ప్రభాత ఉదయం)**

ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. సిట్ అధికారులు శుక్రవారం మరోసారి ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కాగా, నిన్న( గురువారం) సిట్ అధికారులు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సిట్ అధికారులు వెళ్లి నోటీసులు అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు ..మిగతా 2లో






# మహాత్ముడికి ఘన నివాళి

## 78వ వర్ధంతి సందర్భంగా రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన రాష్ట్రపతి,ప్రధాని

**న్యూఢిల్లీ, జనవరి 30 (ప్రభాత ఉదయం)**

మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా రాజ్ ఘాట్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీసహా పలువురు ప్రముఖులు గాంధీకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులు, రిటైర్డ్ అధికారులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు కూడా పాల్గొన్నారు. రాజ్‌గాట్‌లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. ఆయన విలక్షణ వ్యక్తిత్వం, విజయాలు మన దేశస్థులకు ఎల్లప్పుడూ సరైన మార్గాన్ని చూపిస్తూ ప్రేరణగా ఉంటాయి. అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశం కోసం మన సంకల్పానికి ఆయన చిహ్నంగా నిలుస్తారని ..మిగతా 2లో

# మేడారం... జనసంద్రం

## భారీగా తరలివచ్చిన భక్తులు







మేడారం మహా జాతరలో సమ్మక్క, సారలమ్మలు గద్దెలనెక్కారు. ఈ నేపథ్యంలో ఆ వన దేవతలను దర్శించుకునేందుకు భక్తులు శుక్రవారం పోటెత్తారు. దీంతో భక్తులను కంట్రోలు చేయడం ఒకానొక దశలో తీవ్రంగా పరిణమించింది. ఇప్పటికే పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఈ జాతరకు హాజరై, వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈనె 28న ప్రారంభమైన ఈ జాతర.. 31న ముగియనుంది.

**ములుగు జనవరి 30 (ప్రభాత ఉదయం)**

# హార్వర్డ్‌లో సిఎం రేవంత్ శిక్షణ

## వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు పూర్తి



**హైదరాబాద్, జనవరి 30 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలోని కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లోఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. లీడర్ షిప్ అనే కోర్సును పూర్తిచేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. జనవరి 25న ఈ కోర్సు ప్రారంభమవగా జనవరి 30 వరకు అంటే వారం రోజుల పాటు నిర్వహించారు. ఈ కోర్సులో సీఎం రేవంత్‌తో పాటు 62 మంది కోహోర్ట్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. దాదాపు 20కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు ఇందులో భాగస్వాములయ్యారు. అమెరికాలోని కేంబ్రిడ్జ్‌లో మైనస్ 24 డిగ్రీల తీవ్ర ..మిగతా 2లో

# ప్రజాబాట ద్వారా సమస్యలపై సత్వర పరిష్కారానికి చర్యలు

**విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ ఎ కామేష్**

**పటాన్ చెరు, జనవరి 30 (ప్రభాత ఉదయం):**

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని లక్ష్యంగా ప్రజాబాట కార్యక్రమం చేపడుతున్నట్లు సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ ఎ కామేష్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా, సమస్యల పరిష్కారం, వినియోగదారుల సేవలు గురించి చీఫ్ ఇంజనీర్ ఎ కామేష్ తో "ప్రభాత ఉదయం" ప్రతినిధి ముఖాముఖి

ప్రశ్న: విద్యుత్ శాఖ పని తీరు ఎలా ఉంది

చీఫ్ ఇంజనీర్: విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటున్నారు. చిన్న చిన్న అసౌకర్యాలు తప్ప చెప్పుకోదగ్గ సమస్యలు అంటూ ఏమీ లేవనే చెప్పాలి

ప్రశ్న: ప్రజాబాట కార్యక్రమం గురించి చెప్పండి

చీఫ్ ఇంజనీర్: ప్రజాబాట కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి అవకాశం ఏర్పడింది.

ప్రజాబాట కార్యక్రమం లో వచ్చిన ఫిర్యాదులను,1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

ప్రశ్న: మీ ఆదేశాలు ఎంత వరకు అమలవుతున్నాయి.

చీఫ్ ఇంజనీర్: కనీసం రెండు కాలనీల్లో, లేదా రెండు ట్రాన్స్ఫార్మర్ ల పరిధిలో ఉన్న సమస్యలు గుర్తించి పరిష్కారం చేయడం లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నాం. ముఖ్యంగా ఎర్తింగ్ సమస్యలు పరిష్కారం అవుతున్నాయి.

ప్రశ్న: ఏఏ రోజులు ఈ పనులు చేస్తున్నారు

చీఫ్ ఇంజనీర్: ముఖ్యంగా మంగళవారం, గురువారం, శనివారం రోజుల్లో ట్రాన్స్ఫార్మర్ ల వద్ద ఎర్తింగ్, ఎల్టి,హెచ్టి, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ ల పనులు చేపడుతున్నాం.

ప్రశ్న: వేసవిలో సమీపిస్తుంది కదా రైతులకు వ్యవసాయ అవసరాలకు ఇబ్బందులు లేకుండా ఏమైనా చర్యలు చేపట్టారా

చీఫ్ ఇంజనీర్: రైతుల కోసం నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తూనే ఉన్నాం. సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ లు మరమత్తులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగింది. లో ఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.



ప్రశ్న: ప్రజాబాట ద్వారా ఎంత మేరకు సమస్యలు పరిష్కారం అవుతున్నాయి

చీఫ్ ఇంజనీర్: ప్రజాబాట ద్వారా వచ్చే ప్రతీ సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. దీర్ఘకాలిక పరమైన అంశాలపై మాత్రం కాస్త సమయం పడుతుంది.

ప్రశ్న: దీర్ఘకాలిక అంశాలపై ఎందుకు ఆలస్యం అవుతుంది

చీఫ్ ఇంజనీర్: దీర్ఘకాలిక అంశాలు అంటే ఎక్కువ మొత్తంలో ఆర్థిక అవసరాలతో కూడిన పనులు చేపట్టాలంటే దానిపై ఒక నిర్దిష్టమైన ఆర్థిక ప్రణాళిక అవసరం. ఆ విషయంలో అధికారుల సమిష్టి నిర్ణయం తర్వాత కానీ పనులు చేపట్టలేము.అందువల్ల కాస్త సమయం పడుతుంది.

ప్రశ్న: పారిశ్రామిక వర్గాలకు విద్యుత్ సరఫరా విషయంలో ఏమైనా సమస్యలు వస్తున్నాయా

చీఫ్ ఇంజనీర్: సమస్యలు అంటూ పెద్దగా ఏమీ లేవు, ఏమైనా సమస్యలు ఉంటే సత్వరమే పరిష్కరిస్తున్నాము.

పరిశ్రమలకు అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేస్తున్నాం.

ప్రశ్న: చాలా చోట్ల ట్రాన్స్ఫార్మర్ లు రక్షణ లేకుండా రోడ్లు, రహదారుల పక్కన ప్రమాద భరితంగా ఉంటున్నాయి, వాటి గురించి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

చీఫ్ ఇంజనీర్: ఇప్పటివరకూ రహదారుల వెంబడి,ఇండ్ల సముదాయాల సమీపాల్లో భూమికి అతితక్కువ ఎత్తున ఉన్న ట్రాన్స్ఫార్మర్లను గుర్తించాము. వాటిని భూమి నుండి కనీసం తొమ్మిది అడుగుల ఎత్తులో స్థంబాల మధ్య ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దీని వల్ల ఎలాంటి ప్రమాదమూ జరిగిందని భావిస్తున్నాం.

ప్రశ్న: అంత ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్లలో ఏదైనా సమస్యలు ఏర్పడితే ఎలా మరమత్తులు చేస్తారు

చీఫ్ ఇంజనీర్: వాటి కోసం బకెట్ లాంటి నిర్మాణం ఉన్న నిచ్చెనలు, ప్రత్యేకంగా తయారు చేసిన వాహనాలను వినియోగిస్తాం

ప్రశ్న: గృహ జ్యోతి పథకం గురించి చెప్పండి

చీఫ్ ఇంజనీర్: గృహ జ్యోతి పథకం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ఈ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఈ పథకం ప్రకారం ఎంతోమంది లబ్ది పొందుతున్నారు.

ప్రశ్న: లబ్ది చేకూరని, అర్హులైన వారి పరిస్థితి ఏమిటి

చీఫ్ ఇంజనీర్: గృహ జ్యోతి పథకానికి అర్హత కలిగి కూడా ఇప్పటివరకూ ఆ ప్రయోజనం పొందకపోతే మండల డెవలప్మెంట్ అధికారి (ఎంపిడిఓ) కలిసి వారి సిఫార్సు తీసుకోవాలని, తద్వారా గృహ జ్యోతి పథకానికి అర్హత సాధించవచ్చని ఆయన చెప్పారు.

ప్రశ్న: ఇటీవల చేపట్టిన ముఖ్యమైన పనుల గురించి ఏమైనా చెప్పగలరా

చీఫ్ ఇంజనీర్: ఇటీవల స్పన్ పోల్స్ వినియోగం చేస్తూ కనీసం 15 మీటర్ల ఎత్తులో విద్యుత్ కేబుల్స్ ఏర్పాటు చేస్తున్నాం. వాటి వల్ల చెట్లకు, నిర్మాణాలకు ఎలాంటి ఇబ్బందీ ఉండదు.

ప్రశ్న: చివరిగా మీరు ప్రజలకు సందేశం ఇచ్చేది ఏమైనా ఉందా

చీఫ్ ఇంజనీర్: ప్రభుత్వం సమకూర్చిన గృహ జ్యోతి పథకాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలి, సమస్యలు ఏమైనా ఉంటే 1912 నెంబర్ కు పిర్యాదు చేయాలి, ముఖ్యంగా రైతులు సమస్యలు ఏమైనా ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వం కల్పించిన సదుపాయాలు వినియోగించుకుని సర్వత సేవలు పొందాలి, అపరాధ రుసుము, పాత బకాయిలను చెల్లించి విధ్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# హార్వర్డ్‌లో సిఎం రేవంత్ శిక్షణ

**మొదటి పేజీ తరువాయి...**

చలిలోనూ రేవంత్ రెడ్డి ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులకు హాజరయ్యారు. కేస్ స్టడీలు, గ్రూప్ డిస్కషన్లు, కన్సల్టేటివ్ వర్క్‌లతో కూడిన ఇంటెన్సివ్ ప్రోగ్రామ్‌లో భాగంగా అధికారం, నాయకత్వం, సంఘర్షణలు, అనిశ్చితి వంటి అంశాలపై శిక్షణ పొందారు. ప్రోగ్రామ్ ముగిసిన సందర్భంగా హార్వర్డ్ అధ్యాపకులు రేవంత్ రెడ్డితో పాటు మిగిలిన 62 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అయితే భారతదేశ చరిత్రలో అధికారంలో ఉండగానే హార్వర్డ్ నుంచి ఈ రకమైన సర్టిఫికెట్ పొందిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారు.



# ముగిసిన నామినేషన్ల గడువు

**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 13న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదులకు రాష్ట్ర ఎన్నికల సంఘం 'టీఈ పోల్' మొబైల్ యాప్ ఏర్పాటు చేసింది. వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులకు అవకాశం కల్పించినట్టు ఎస్ఈసీ తెలిపింది. చివరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ గడువు మగియగా.. అప్పటి వరకు క్యూలైన్‌లో ఉన్న వారిని నామినేషన్ వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఫిబ్రవరి 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది.అదే రోజు ÷నైల్ అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తుంది ఈసీ. మొత్తం 2,996 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తుండగా.. 8203 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓట్ల కౌంటింగ్ కోసం 136 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 3 వరకు విత్ డ్రాలు నిర్వహించి అదే రోజు అభ్యర్థులకు గుర్తులను కేటాయిస్తారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో 48 గంటల ముందే ప్రచారం ముగుస్తుంది. అంటే వచ్చే ఫిబ్రవరి 9వ తేదీన ప్రచారం బంద్ అవుతుంది. ఈ లెక్కన అభ్యర్థులు కేవలం ఆరు రోజులు మాత్రమే ప్రచారం చేయాల్సి ఉంటుంది.చివరిరోజు గజ్వేల్‌లో బిజెపి అభ్యర్థి నామినేషన్‌లో మెదక్ ఎంపి రఘునందన్ రావు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.





# మహాత్ముడికి నివాళి

**మొదటి పేజీ తరువాయి...**

తెలిపారు.మహాత్మా గాంధీ జీవితం నిజాయితీ, సత్యాగ్రహం, అహింసా మార్గదర్శకలు మరియు సామాజిక న్యాయం కోసం చేసిన ప్రేరణాత్మక ప్రయత్నాలతో గుర్తింపు పొందింది. ఆయన వ్యక్తిత్వం మరియు విజ్ఞానం యువత, ప్రజలకి సామాజిక సమతా, దేశభక్తి మరియు స్వావలంబన పట్ల ప్రేరణగా నిలుస్తాయి. కార్యక్రమంలో గాంధీకి ప్రత్యేక పుష్పాంజలి, ప్రతిమలకు పూల మాలలు, స్మరణీయ ప్రసంగాలు మరియు సంగీత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. భక్తులు, స్థానికులు, పర్యాటకులు కూడా భాగస్వామ్యమై, గాంధీ జీవితం, సూత్రాలు గురించి అవగాహన పెంపొందించుకున్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేసారు.జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నాను. అహింసా విధానంతో కోట్ల మంది దేశప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్యం÷-ర సాధించారు. గాంధీజీ బోధనలైన సత్యం, అహింస, శాంతి, సేవ అనే సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ నిత్యం పాటించాలి. స్వదేశీ, మహిళా సాధికారత, గ్రామ స్వరాజ్యం, పేదరిక నిర్మూలన వంటి గాంధీజీ ఆశయాలను నిజం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దామని అన్నారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. 'సత్యం తాత్కాలికంగా ఓడినట్టుగా కనిపించవచ్చు.. కానీ ఎప్పటికీ ఓడదు' అని చెప్పడమే కాక.. తన చివరి శ్వాస వరకు సత్యానికే అంకితమైన జీవితాన్ని గడిపిన మహనీయుడు మహాత్మా గాంధీ. నేడు జాతిపిత వర్ధంతి సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా నివాళులు' అని వైఎస్ జగన్ ట్వీట్ ద్వారా పేర్కొన్నారు. ఈ ట్వీట్ ద్వారా గాంధీజీ జీవితాన్ని, ఆయన బోధనలను జగన్ గుర్తుచేసుకున్నారు.




# కెసిఆర్‌కు మరోమారు సిట్ నోటీసులు

**మొదటి పేజీ తరువాయి...**

విచారణకు అందుబాటు లో ఉండాలని నోటీసులో స్పష్టం చేశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న కేసీఆర్ అభ్యర్థనను సిట్ తిరస్కరించింది. హైదరాబాద్ నందినగర్లోని నివాసంలో అందుబాటులో ఉండాలని కేసీఆర్ కు సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరుకావాలని జనవరి 29న 160 సీఆర్ పీసీ కింద సిట్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉండగా..బంజారాహిల్స్ లోని నందినగర్ లో ఆయన నివాసంలో అధికారులు నోటీసులు అందించారు. జనవరి 30న మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాలని తెలిపారు. అయితే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విచారణకు హాజరుకాలేనని సిట్ అధికారులకు కేసీఆర్ లేఖ రాశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలని అధికారులకు సూచించారు. అలాగే భవిష్యత్ లోనే ఎలాంటి నోటీసులైనా..ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ అడ్రస్ కే పంపాలని విన్నవించారు. అయితే కేసీఆర్ వినతిపై న్యాయనిపుణులతో చర్చించిన సిట్ ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. అలాగే ఫిబ్రవరి 1న మధ్యాహ్నం 3గంటలకు బంజారాహిల్స్ నందినగర్లోని కేసీఆర్ నివాసంలో విచారిస్తామని నోటీసు జారీ చేసింది. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతానని, విచారణ కోసం వేరే తేదీ నిర్ణయించాలని సిట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌ను ఎక్కడ విచారించాలనే దానిపై సిట్ అధికారులు ఈ రోజు సమావేశం నిర్వహించి, న్యాయ నిపుణులతో చర్చించారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌ను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే విచారించాలని నిర్ణయించారు.

# చంద్రబాబుతో దోస్తీతో తెలంగాణ ప్రాజెక్టులకు పాతర

**నల్లమల సాగర్ ప్రాజెక్ట్ కోసం నాటకాలుడుతన్న రేవంత్**

**ఇరిగేషన్ మీటింగ్ బాయ్‌కాట్ చేయడం ఒక్కటే మేలు**

**రేవంత్‌ను ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్న హరీష్ రావు**

**హైదరాబాద్, జనవరి 30 (ప్రభాత ఉదయం)**

ఏపీ సీఎం చంద్రబాబుతో సీఎం రేవంత్‌రెడ్డి దోస్తీ కట్టి తెలంగాణకు అన్యాయం చేస్తున్నడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. చంద్రబాబుతో దోస్తీ కోసం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న రేవంత్‌రెడ్డిని తెలంగాణ సమాజం క్షమించదని అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి హరీష్‌రావు మాట్లాడారు. కేసీఆర్ హయాంలో కేంద్రానికి 10 డీపీఆర్‌లు పంపి ఏడు ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ఒక్క అనుమతి కూడా తేలేదని ఎద్దేవా చేశారు. 'ఢిల్లీ మీటింగ్‌కు వెళ్లేందుకు ఆదిత్యనాథ్ మినహా తెలంగాణ సోయి కలిగిన ఒక్క ఇంజినీర్ దొరకలేదా..?' అని హరీష్‌రావు ప్రశ్నించారు. మన తెలంగాణ నీళ్లను ఏపీకి తీసుకువెళ్లే కుట్ర ఇది. తెలంగాణ సోయి ఉన్న ఒక్క ఇంజినీర్ దొరకలేదా..? దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు చేస్తున్నారు. పోనుపోను అంటూనే మీటింగ్‌లకు అటెండ్ కావడం ఏమిటి..? తెలంగాణ నీటి హక్కులను గంపగుత్తగా ఏపీకి అప్పజెప్పడమే మీ చర్చల లక్ష్యమా..?' అని ప్రశ్నించారు. సమైక్య పాలనలో మనకు నీటి వాటాల్లో తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ.. నేడు మరో చారిత్రక ద్రోహం చేస్తున్నదని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. ఇవాళ్టి ఇరిగేషన్ మీటింగ్ ద్వారా రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు తెలంగాణకు మరణశాసనం రాయబోతున్నదని చెప్పారు. పోలవరం నల్లమలసాగర్ విషయంలో రేవంత్ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం ఏపీకి సహకరిస్తున్నది. ఆ కుట్రల తీరును ఒకసారి గమనించండి. పోను పోను అనుకుంటూన్నే ÷ేవంత్ రెడ్డి నాడు డిల్లీ మీటింగ్‌కు వెళ్ళాడు. ఎజెండాలో లేదంటూనే బనకచర్లపై చర్చ జరిపాడు. పెట్టబోను అంటూనే సంతకంపెట్టి తెలంగాణ నదీ జలాల హక్కులను కాలరాశాడు. వేయను అంటూనే కమిటీవేసి ఏపీ జలదోపిడీకి రెడ్ కార్పెట్ వేశాడు. టెండర్ చివరి తేదీ అయిపోయాక సుప్రీంకోర్టుకు వెళ్ళి నల్లమలసాగర్ ప్రాజెక్టుకు పరోక్షంగా అంగీకారం తెలిపాడు. పసలేని రిట్ వేసి పరిపూర్ణంగా నల్లమలసాగర్‌కు మద్దతు ప్రకటించాడు' అని రేవంత్ కుట్రలను వెల్లడించాడు.చంద్రబాబుకు రేవంత్ గురుదక్షిణ చెల్లిస్తున్నడు. ఏపీ ఒత్తిడితో ఇవాళ జరుగుతున్న ఢిల్లీ మీటింగ్‌లో ఇంజినీర్లు పాల్గొంటున్నారు. ఇది పేరుకు జలవివాదాల మీటింగ్ కానీ, మన 200 టీఎంసీల నీటిని గంపగుత్తగా తరలించుకుపోయే నల్లమలసాగర్ అనే ప్రాజెక్టుకు సంబంధించిన కుట్ర. ఇలాగే గతంలో కేంద్ర జలశక్తి శాఖ నిర్వహించిన సమావేశంలో ఏపీ ఈ ప్రాజెక్టునే ఏకైక ఎజెండాగా ముందుపెట్టింది. ఇప్పుడు కూడా ఏపీ పాలకులు నల్లమలసాగర్ లింకు ప్రాజెక్టునే తెరమీదకు తెచ్చి చర్చ చేస్తున్నరు' అని హరీష్‌రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో గోదావరిలో 400 టీఎంసీలకు కేంద్రం నుంచి అనుమతులు తెచ్చారు. గోదావరి మీద 10 డీపీఆర్‌లు పంపి.. 7 ప్రాజెక్టులకు అనుమతులు సాధించారు. రెండేళ్లలో ఒక్క డీపీఆర్ పంపింది లేదు. ఒక్క అనుమతి తెచ్చింది లేదు. వార్ధా, కాళేశ్వరం మూడు టీఎంసీలకు సగం అనుమతులు వస్తే, పూర్తి చేయకుండా డీపీఆర్‌లు వాపస్ చేసింది. రేవంత్‌రెడ్డి పాలనలో డీపీఆర్‌లు వాపస్ వచ్చిన పరిస్థితి. నువు మన డీపీఆర్‌లు వాపస్ తెచ్చుకుంటవు, నల్లమలసాగర్‌కు జెండా ఊపుతవు. అలాంటి చంద్రబాబుతో దోస్తీ కట్టి, తెలంగాణకు తీరని అన్యాయం చేసేందుకు సిద్ధమైన రేవంత్ రెడ్డీ నిన్ను తెలంగాణ సమాజం క్షమించదు' అని హరీష్‌రావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నీటిని ఒడిసిపట్టింద్రని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి విడిచిపెట్టిండని హరీష్‌రావు మండిపడ్డారు. ఏపీ పాలకులతో కలిసి తెలంగాణకు జలద్రోహం చేస్తున్నడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని హెచ్చరించారు. కేసీఆర్ పాలన గురించి ఎకనామిక్ సర్వే రిపోర్టే స్పష్టం చేసింది. తెలంగాణ అద్భుతమైన ప్రగతి సాధించింది. రెండు కోట్ల 20 లక్షల ఎకరాలు మాగాణిగా మారింది. కాళేశ్వరం, మిషన్ కాకతీయ ద్వారా అద్భుతమైన ఆయకట్టు వచ్చింది.



# అత్తాపూర్, హైదర్ గూడలో ఫైర్ సేఫ్టీ లేని రెండు షాపింగ్ కాంప్లెక్స్‌లను సీజ్ చేసిన అధికారులు

**బుద్వేల్, జనవరి 30 (ప్రభాత ఉదయం)**

అగ్ని ప్రమాదాల నేపథ్యంలో అత్తాపూర్ సర్కిల్ లో ఫైర్ సేఫ్టీ లేని రెండు షాపింగ్ కాంప్లెక్స్ లను శుక్రవారం జీహెచ్ఎంసీ, హైడ్రా, ఫైర్, విద్యుత్ అధికారులు చం ద్రశేఖర్ రెడ్డి, తిరుమలేశ్, చంద్రానాయక్, సత్యనారాయణ గౌడ్ ల ఆధ్వర్యంలో సీజ్ చేశారు. హైదర్ గూడ లో ఉన్న అను ఫర్నిచర్ భవనానికి పర్మిషన్ లేదని, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లేదని, సెల్లార్ లో అంతా ఫర్నిచర్ పెట్టారని గమనించిన అధికారులు ఆ భవనాన్ని సీజ్ చేశారు. ఇదే ప్రాంతంలో గతంలో అగ్ని ప్రమాదం జరిగి ఆరుగురు కార్మికులు మరణించినట్లు అధికారులు గుర్తిం చారు. అత్తాపూర్ లోని రాయల్ ఓక్ షాపింగ్ కాంప్లెక్స్ కు కూడా ఫైర్ సేఫ్టీ అనుమతులు లేవని, పర్మిషన్ లేదని, సెల్లార్ లో ఫర్నిచర్ తో నింపి వేశారని గుర్తించిన అధికారులు ఆ షాపింగ్ కాంప్లెక్స్ ను కూడా సీజ్ చేశారు. సెల్లార్లను గోదాములుగా మార్చడాన్ని అధికారులు తప్పు పట్టారు. సెల్లార్ లో ఫర్నిచర్ ను నిల్వ ఉంచడం నిబంధనలకు విరుద్ధమన్నారు. గోదాములు వేరే చోట పెట్టుకోవాలని, షాపుల్లో ఫర్నిచర్ ప్రదర్శన, అమ్మకాలు మాత్రమే ఉండాలన్నారు. ఇక పై ప్రతి దుకాణాన్ని తనిఖీ చేసి పరిశీలిస్తామన్నారు.



అత్తాపూర్ లో గల రాయల్ ఓక్ షాపింగ్ మాల్ ను సీజ్ చేస్తున్న అధికారులు..




అధికారులు సీజ్ చేసిన హైదరగూడ లోని అను ఫర్నిచర్ దుకాణం



రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో గాంధీ జి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న క్లబ్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎస్ గంగాధర్ లు



బుద్వేల్ కుసుమ హరనాథ బాబా మందిరం ఆవరణలో గాంధీ జి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న శ్రీ శ్రీనివాస సేవా సమితి అధ్యక్షుడు పెండ్యాల సాయి మల్లిక్



హైదర్ గూడ లో గాంధీ జి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వర్ రావు, బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం కొమురయ్య లు

# గాంధీజి వర్ధంతి సందర్బంగా నివాళులర్పించిన నాయకులు, సంఘాల ప్రతినిధులు

**బుద్వేల్, జనవరి 30 (ప్రభాత ఉదయం)**

అహింసా మార్గంలో భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ముందు నడిచిన మహనీయుడు మహాత్మా గాంధీ అని టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతనిధి మ్యాడం రామేశ్వర్ రావు, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకులు కొలన్ సుబాష్ రెడ్డి లు అన్నారు. మహాత్మాగాంధీ 78వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలలో వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు ఆయన విగ్రహాలకు నివాళులర్పించారు. హైదర్‌డ గాంధీ విగ్రహం వద్ద గాంధీ జీ కి నివాళులర్పించిన వారిలో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం కొమురయ్య, టీడీపీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సోమారం రాజ్ కుమార్, ప్రణవభక్త సమాజం కార్యదర్శి కొండమీది హరినాథ్, బీఆర్ఎస్ హైదర్ గూడ డివిజన్ అధ్యక్షులు చెట్టిగారి చిన్న, సీనియర్ నాయకులు రావుల జంగయ్య, ఎం బాలసుబ్రమణ్యం, కొంగళ్ల బుచ్చయ్య, కొలన్ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**రాజేంద్రనగర్ లో....**

రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో గల గాంధీ జీ విగ్రహానికి క్లబ్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమ ంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్ గంగాధర్, మాజీ అధ్యక్షులు ఎం ఎ నయీమ్, వేముల వెంకటేశ్, మాజీ ప్రధాన కార్యదర్శులు వై.గోపాల్, ఎస్ వెంకటేశ్, ఉపాధ్యక్షులు పి.రవీందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**బుద్వేల్ లో...**

మహాత్మా గాంధీ జీ 78వ వర్ధంతి సందర్భంగా బుద్వేల్ లోని శ్రీ కుసుమ హరనాథ బాబా మందిరం ఆవరణలో గల గాంధీ జి విగ్రహానికి శ్రీ శ్రీనివాస సేవా సమితి అధ్యక్షుడు పెండ్యాల సాయి మల్లిక్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఇబ్రమిన్, హనుమంత్, భాస్కర్ సుజీత్ లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీలకు అండగా నిలుస్తుంది: బొంతు శ్రీదేవి యాదవ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( చర్లపల్లి డివిజన్ ) జనవరి 30 ( ప్రభాత ఉదయం ):-**

కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీలకు ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. శుక్రవారం యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ ఫెలోషిప్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ చక్రిపాల్ గొల్లూరి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ను వారి నివాసంలో కలిసి శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తుందని అన్నారు. అదే విధంగా చర్లపల్లి డివిజన్లో ఉన్నటువంటి క్రైస్తవ సంఘాలకు క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ విందు కొరకు రెండు లక్షలు రూపాయలు ఇచ్చిమని చెప్పారు. ప్రతి చర్చికి 30 వేల రూపాయలు లైటింగ్, డెకరేషన్, పెయింటింగ్ కొరకు డబ్బులు ఇప్పించామన్నారు. యూసిపిఎఫ్ సెక్రటరీ పాస్టర్ బాలస్వామి, సహాయ కార్యదర్శి పాస్టర్ జాన్ నాయక్ పాస్టర్ శ్యాంసుందర్, పాస్టర్ ప్రభాకర్ రావు, పాస్టర్ నాగేశ్వరరావు, పాస్టర్ రూబేను రాజు, పాస్టర్ ఎస్. రాజు, పాస్టర్ పరిశుద్ధ రావు, పాస్టర్ కిషోర్, పాస్టర్ సునీల్, ఏఎంసి డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుడిగే ప్రభు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు అనుసంధానంగా ఉండేటివి పత్రికలు: మర్రి రాజశేఖర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) జనవరి 30 ( ప్రభాత ఉదయం ):-**

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా ఉండేటివి పత్రికలోని మల్కాజిగిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మెగా 9టీవీ చానల్ క్యాలెండర్ ను క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాల మధ్య అనుసంధానంగా ఉండేటివి పత్రికలు, ఛానల్ లేనని అన్నారు. మెగా 9 టీవీ చానెల్ ఆవిర్భవించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఛానెల్ యాజమాన్యానికి, సిబ్బందికి, చానెల్ ను వీక్షించే ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలిపారు. నాణ్యమైన వార్తలను అందిస్తూ ప్రజల సమస్యలపై పోరాడాలని ,ప్రజలకు చేరువయ్యే వార్తలను ప్రచురించాలని అన్నారు. మెగా 9 టీవీ ఛానెల్ మీడియా రంగం లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెగా 9టీవీ చానెల్, నాదం దిన పత్రిక ప్రతినిధి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు కొల్లూర్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వండి



సులేమాన్ నగర్ లో సమావేశమైన అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు..



సమావేశంలో పాల్గొన్న మహిళలు

**బుద్వేల్, జనవరి 30 (ప్రభాత ఉదయం)**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తామన్నారు... కాంగ్రెస్ వచ్చాక ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు... పేదలకు నేటికి ఏ ఇళ్లు ఇవ్వలేదని సులేమాన్ నగర్ డివిజన్ కు చెందిన అంబేద్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మహ్మద్ గౌస్, మున్నా లు ఆరోపించారు. సులేమాన్ నగర్ ఎం ఎ పటేల్ పంక్షన్ హాల్ లో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో సమావేశమై ప్రభుత్వం ఇం డ్లులేని పేదలకు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహ్మద్ గౌస్, మున్నాలు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోగా ఎన్నికల కోడ్ అంటు ఇండ్లు ఇవ్వకుండ వెళ్లిపోయారన్నారు. కాంగ్రెస్ వచ్చాక ఇస్తామన్న ఇందిరమ్మ ఇం డ్లు పట్టణ ప్రాంతాలలో ఇవ్వడం లేదన్నారు. పేదలకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. కొల్లూర్ లో వందలాది డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఖాళీగా ఉన్నాయని, వాటిని అర్హులైన పేద లకు ఇవ్వాలన్నారు. లేని పక్షంలో మహిళలతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన చెపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం తమకు ఇండ్లు కేటాయించాలని నినాదాలు చేశారు.



బీ ఆర్ ఎస్ అత్తాపూర్ డివిజన్ అధ్యక్షునిగా వనం శ్రీరాం రెడ్డి కి నియామక పత్రాన్ని అందచేస్తున్న మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి లు

# అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షునిగా వనం శ్రీరాం రెడ్డి

**బుద్వేల్, జనవరి 30 (ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ డివిజన్ లో బీఆర్ఎస్ విజయం కోసం కష్టపడి పనిచేస్తానని ఆ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వనం శ్రీరాం రెడ్డి అన్నారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి.కార్తీక్ రెడ్డి ల చేతుల మీదుగా ఆయన బీఆర్ఎస్ అత్తాపూర్ డివిజన్ అధ్యక్షునిగా నియమితులై నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వనం శ్రీరాంరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని సాదించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, నేటికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటే ప్రజలలో నమ్మకం, ప్రేమ ఉందని గుర్తు చేశారు. ఆయన నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం, ఈ ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అత్తాపూర్ లో బీఆర్ఎస్ ను బలోపేతం చేసి రాబోయే ఎన్నికలలో పార్టీ విజయం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్, సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి , జాలిగం చిత్తారి. పుప్పాల లక్ష్మణ్. బంగి శ్రీనివాస్, ముఖేశ్, నరేందర్ రెడ్డి , మల్లేశ్, జైహింద్ రెడ్డి, శంకర్, మహేశ మ దిరాజ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్వేర్ ఉద్యోగి ప్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య

**బుద్వేల్, జనవరి 30 (ప్రభాత ఉదయం)**



ఇంట్లో ఎవరు లేని సమయంలో ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగి టెడేట్ తో ప్యాను కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శుక్రవారం మైలార్దేవుపల్లి దుర్గాహిల్స్ లో జరిగింది. ఎస్ఐ పైడి నాయుడు తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి.....మైలార్దేవుపల్లి దుర్గా హిల్స్ లో ఎర్రోళ్ల వంశీ యాదవ్ (37), శ్రావ్య దంపతులు. రెండు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఉంటున్నారు. వీరికి 9, ఆరు సంవత్సరాల వయస్సు గల ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రస్తుతం శ్రావ్య గర్భవతి గా ఉంది. వంశీ యాదవ్ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తుండగా, శ్రావ్య జీఎంఆర్ స్కూల్ లో టీచర్ గా పనిచేస్తున్నారు. గురువారం రాత్రి పార్టీ ఉంటే వెళ్లి వచ్చిన వంశీయాదవ్ పడుకున్నాడు. శుక్రవారం ఆయన పడుకుని ఉండగానే భార్య స్కూల్ కు వెళ్లిపోయింది. ఇద్దరు కుమారె బి లు స్కూల్ కు వెళ్లారు. ఉదయం 11 గంటల కు భార్య శ్రావ్య భర్తకు ఫోన్ చేసి లేచావా.. తిన్నారా.. అని అడిగింది. దానికి ఆయన ఇప్పుడే లేచాను తింటాను అని చెప్పాడు. మద్యాహ్నం 3:30 గంటలకు పిల్లలు స్కూల్ నుంచి ఇంటికి రాగ తండ్రి ప్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించాడు. భయపడిన పిల్లలిద్దరు ఎదురింట్లో ఉండే దినేష్ కుమార్ సింగ్ కు వెళ్లి విషయాన్ని ఏడుస్తు చెప్పారు. ఆయన వచ్చి చూసి వంశీ యాదవ్ ఆత్మహత్య చేసుకుని ఉండటం తో ఆయన భార్య శ్రావ్య కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చాడు ఆ తర్వాత మెలార్దేవపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘుటన స్థలానికి చేరుకున్న మైలార్దేవుపల్లి ఎస్ఐ పైడి నాయుడు వివరాలు సేకరించారు. క్లూస్ టీమ్ వచ్చి వివరాలు సేకరించారు. వంశీయాదవ్ సెల్ ఫోన్ ను ల్యాప్ టాప్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్ధం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. స్రావ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కొడుకును చూడటానికి వచ్చి అడ్రస్ తెలియక ఆకలి, చలికి తట్టుకోలేక తల్లి మృతి

**బుద్వేల్, జనవరి 30 (ప్రభాత ఉదయం)**

ఆరోగ్యం బాగాలేని కుమారుని చూడటానికి స్వగ్రామం నుంచి బండ్లగూడ కాళీకానగర్ లో నివాసం ఉండే కుమారున్ని చూడటానికి వచ్చిన తల్లి కొడుకు ఇంటి ఆచూకి మరచి పోయి పుట్ పాత్ పై పడుకుని మరణించిన సంఘటన ఇది. ఈ సంఘటన గురువారం జరిగింది. ఆకలికి, చలికి తట్టుకోలేకే ఆ వృద్ధురాలు మరణించి ఉంటుందని పోలీసులు బావిస్తున్నారు. రాజేంద్రనగర్ ఏఎస్ఐ పెంట్యానాయక్ తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి... నారాయణపేట్ జిల్లా నర్వా మండలం, రాంపూర్ గ్రామానికి చెందిన వడ్డె చంద్రమ్మ (65) జనవరి 25న అనారోగ్యం తో ఉన్న కొడుకు చూడటానికి బండ్లగూడ కాళీకానగర్ కు వచ్చింది. చంద్రమ్మ స్వగ్రామం నుంచి కొడుకు దగ్గరకు రాగానే ఆమె భర్త రాములు కుమారుడు వెంకటేశ్ కు ఫోన్ చేసి మీ అమ్మ నిన్ను చూడటానికి వస్తుందని సమాచారం ఇచ్చాడు. అయితే 25వ తేదీ సాయంత్రం వరకు కూడా వడ్డె చంద్రమ్మ కొడుకు ఇంటికి వెళ్లలేదు. చంద్రమ్మ కోసం ఆమె కోడలు పద్మ వెతికిన ఫలితం లేకుండా పోయింది. విషయాన్ని తెలుసుకున్న చంద్రమ్మ కూతురు నర్సింగమ్మ ఈ నెల 28న బండ్లగూడ కు వచ్చి వదిన పద్మతో కలసి తల్లి కోసం వెదికారు. అయినా ఫలితం లేకుండా పోయింది. 29వ తేదిన గురువారం తిరిగి తల్లి కోసం వెతుకుతుండగా బండ్లగూడ కాళీ మందిర్ సమీపంలో పూలు ఆమ్మే ఓ బండి వద్ద వడ్డె చంద్రమ్మ మరణించి పడి ఉండటం కనిపించింది. దీంతో నర్సింగమ్మ అన్న వెంకటేశ్ తో చెప్పి రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని వడ్డె చంద్రమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 30వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా జేరిపోతుల కుమార్ నామినేషన్

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 30(ప్రభాత ఉదయం):**

జనగామ మున్సిపాలిటీ 30వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా జేరిపోతుల కుమార్ శుక్రవారం నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తిప్పారపు విజయ్ పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచ తప్పక పాటించాలి

**ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి**

**ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరుగరాదు,**

**సాధారణ పరిశీలకులు నర్సింహ రెడ్డి**

**జిల్లా కలెక్టర్ జిజ్వాన్ భాషా షేక్**





**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 30(ప్రభాత ఉదయం):**

రాష్ట్ర ఎన్నికల సంఘం నిబందనలకు లోబడి ర్యాలీలకు, వాహనాలకు, మైక్, ప్రచార సామాగ్రి ముద్రణ అనుమతులలో నిబందనలు ఖచ్చితంగా పాటించాలని, అట్టి నకళ్ళ ప్రతులను భద్రపర్చుటకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎన్నికల నోడల్, జోనల్ అధికారులతో సాధారణ పరిశీలకులు నర్సింహ రెడ్డి, అదనపు కలెక్టర్ (స్దానిక సంస్ధలు) పింకేష్ కుమార్ లతో కలిసి ఎన్నికల ఏర్పాట్లు పై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు ఎంతో కీలకమని, ఎక్కాడా ఏ చిన్న పొరపాటుకు తావులేకుండా జాగ్రత్తగా వ్యవహరించి సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తితో పాటు అభ్యర్దులు నామినేషన్ల ఉపసంహరణ పూర్తి అయిన పిదప , బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్‌కు, మెటిరీయల్ పంపిణీ కి చేపట్టవలసిన చర్యలపై పక్కా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ తప్పని సరిగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, యం.సి.సి. బృందాలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట ఉల్లంఘన జరుగకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున యం.సి.సి. నోడల్ అధికారి దశల వారిగా నివేదికలను సమర్పించాలని అన్నారు. నిబందనలు ఉల్లంఘనపై ఏమైన ఫిర్యాదులు చేస్తే తక్షణమే స్పందించాలని అదికారులకు సూచించారు. మున్సిపల్ కమీషనర్లు క్రమం తప్పకుండ అధికారలు, సిబ్బంది సమీక్షలు నిర్వహించుకోవాలని, పోలింగ్ నిర్వహించే సిబ్బందికి ర్యాండమైజేషన్ చేపట్టుటకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియను పూర్తిస్దాయిలో తప్పని సరిగా వెబ్ క్యాస్టింగ్ చేసేందుకు ప్రణాళికలను సిద్దం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రత చర్యలు పటిష్టంగా చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు . ఈ సందర్భంగా సాధారణ అబ్జర్వర్ ఎ. నర్సింహ రెడ్డి, మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించిన తరహాలోనే మున్సిపల్ ఎన్నికలను కూడా సమర్ధవంతంగా, ప్రశాంత వాతావరణలో నిర్వహించుటకు కృషి చేయాలని , ఎన్నికల్లో పోటీలో నిచిన అభ్యర్దులు, రాజకీయ ప్రతినిధులు ఎన్నికల ప్రచారంలో చేస్తున్న ఖర్చులను ఎన్నికల నియమావళి ప్రకారం నమోదు చేసే విదంగా చూడాలన్నారు , అలాగే అభ్యర్దులు రోజువారిగా ఖర్చు చేస్తున్న వివరాలను నిశితంగా పర్యవేక్షించాలన్నారు. అలాగే ఆర్.ఓ.లు, ఎ.ఆర్.ఓ.లు, నోడల్, జోనల్ అధికారులు, సిబ్బంది క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి, సమన్వయంతో విదులు నిర్వహించాలని తెలిపారు , పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ లో పొరపాట్లు దొర్లకుంట చుడాలన్నారు. పోలింగ్ మెటిరీయల్ పంపిణీ, తిరిగి స్వీకరణ వంటి ప్రక్రియను పకడ్బందీ నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వ్యయ( ఖర్చులు) పరిశీలకులు ఎస్. జయశ్రీ, జెడ్పీ సిఈఓ మాధురి షా, జనగామ, స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ కమీషనర్లు మహేశ్వర్ రెడ్డి, రాధాకృష్ణ, పిడి హౌసింగ్ కొదండరామ్, డిసిఓ మాతృనాయక్, ఎలక్షన్ పర్యవేక్షకులు, నోడల్. జోనల్. ఆర్.ఓ.లు, ఎ.ఆర్.ఓ.లు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




నామినేషన్ వేసిన టిఆర్పి అభ్యర్ధి కృష్ణ

## జనగామ మున్సిపల్‌లో మూడు వార్డులకు టిఆర్ పి అభ్యర్తులు నామినేషన్ దాఖలు

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 30(ప్రభాత ఉదయం):**

జనగామ మున్సిపల్ ఎన్నికలలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) తరపున మూడు వార్డులకు పోటీచేస్తున్నారు. వీరి లో 5 వార్డ్ అభ్యర్థి గా రెనుకుంట్ల మురళి, 13 వార్డ్ అభ్యర్థిగా ఎండీ జలీల్ పాష, 23వ వార్డు అభ్యర్థిగా గడ్డం కృష్ణ లు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరిసంతోష్, జిల్లా కార్యదర్శి చిర్ర వీరస్వామి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండి మహమ్మద్ పాషా, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బోడా రమేష్, యూత్ మండల అధ్యక్షులు ముక్క విష్ణువర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి, వల్లాల భానుచందర్, పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## ఇస్నాపూర్ 4వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నీలం కవిత మధు ముదిరాజ్

**నామినేషన్ పత్రాలతో దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు**

**నాలుగో వ వార్డ్ ఓటర్లు దగ్గరుండి నీలం మధు చేతుల మీదుగా నామినేషన్ పత్రాలు నీలం కవితకు అందజేత**

**పటాన్ చెరు, జనవరి 30 (ప్రభాత ఉదయం):**

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలోని నాలుగో వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా శుక్రవారం నీలం మధు సతీమణి నీలం కవిత నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు చిట్కుల్ దుర్గామాత ఆలయంలో నామినేషన్ పత్రాలు అమ్మ వారి దగ్గర ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నాలుగో వార్డు మహిళలు పెద్దఎత్తున నీలం నివాసానికి చేరుకుని మేము దగ్గరుండి కవితను గెలిపిస్తామని హామీ ఇచ్చి నీలం చేతుల మీదుగా నామినేషన్ పత్రాలు అందజేశారు.. అనంతరం ఇస్నాపూర్ ఐలా ఆఫీస్ లో నామినేషన్ వేశారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



నర్సింహారెడ్డికి పూల మొక్క తో స్వాగతం పలుకుతున్న కలెక్టర్

## జిల్లా కలెక్టర్‌తో ఎలక్షన్ సాధారణ అబ్జర్వర్ బేటి

**మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్ల పై వివరించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 30(ప్రభాత ఉదయం):**

జనగామ జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ అబ్జర్వర్‌గా నియమితులైన తెలంగాణ భాషా, సాంస్కృతి శాఖ డైరెక్టర్ ఎ. నర్సింహరెడ్డి ఐ.ఏ.ఎస్ శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తన ఛాంబర్‌లో భేటి అయ్యరు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పూల బోకేను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో జనగామ మున్సిపాలిటీ 30 వార్డులు, స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటీలలో 18 వార్డుల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్ల పై సాధారణ అబ్జర్వర్కు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వివరించారు. ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు గ్రామపంచాయితీ ఎన్నికల్లో విధులు నిర్వహించిన టీచర్లను, రెవెన్యూ, ఇజిఎస్ పనిచేస్తున్న అధికారులను నియమించామని ఆయన తెలిపారు. ఎన్నికల నిబందనలు అనుగుణంగా పూర్తిస్థాయి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ అబ్జర్వర్ వివరించారు. ఈ బేటిలో అదనపు కలెకబర్ (స్ధానిక సంస్ధలు) పింకేష్ కుమార్, జెడ్పీ సిఇఓ మాదురి షా , జనగామ మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ (హౌసింగ్ ) మాతృనాయక్ , తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ దర్శించుకున్న.జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి





**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 30 (ప్రభాత ఉదయం)**

జనగామ నియోజకవర్గంలోని నర్మెట్ట మండలం అమ్మాపూర్, తరిగొప్పుల మండలం అబ్దుల్ నగరం, మద్దూరు మండలం కుటిగల్ గ్రామాలలో నిర్వహిస్తున్న... సమ్మక్కఉసారలమ్మ జాతరకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం హాజరై బంగారం తక్కెడ వేసి, బంగారం సమర్పించి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి, సుఖసంతోషాల కోసం అమ్మవార్ల మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జాతర ఏర్పాట్ల పై ఆలయ కమిటీ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకుని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



## కేజీ వీల్స్ బిగించుకొని ట్రాక్టర్లు బిటి రోడ్డుపై ప్రయాణం చేయకూడదు

**జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ గౌడ్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 30(ప్రభాత ఉదయం):**

జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో జనగామ జిల్లాలో పలు ట్రాక్టర్ షోరూమ్ యజమానులు, కేజీ వీల్స్ తయారు చేసే షాపులను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కేజీ వీల్స్ బిగించుకొని ట్రాక్టర్లు బిటి రోడ్డు పై ప్రయాణం చేయకూడదని, దీనివల్ల రోడ్డు పాడైపోతుందని ఒకవేళ నిబంధనలను ఉల్లంఘించిన ఎడల కఠిన చర్యలు తీసుకుంటామని, రిజిస్ట్రేషన్ చేయించని ట్రాక్టర్లను సకాలంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, చేసుకొని ఎడల తనిఖీలు నిర్వహించి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రవాణా శాఖ ఏఎంవిఐ మహేష్ గౌడ్, కానిస్టేబుల్ సమద్, ట్రాక్టర్ షో రూమ్ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన సాధారణ పరిశీలకులు నర్సింహ రెడ్డి

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 30(ప్రభాత ఉదయం):**



పోలింగ్ సామాగ్రి ని పరిశీలన చేస్తున్న నర్సింహా రెడ్డి

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జనగామలోని ధర్మకంచ ప్రాంతంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వీవర్స్ కాలనీలో డగ్లస్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులను శుక్రవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు ఏ. నర్సింహరెడ్డి పరిశీలించారు. పోలింగ్ బూతులలో కల్పిస్తున్న మౌలిక వసతులు అలాగే ఎన్నికల సామాగ్రి రవాణా, భద్రత , తదితర అంశాల పై అదికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని భధ్ర పర్చిన ఎన్నికల సమాగ్రిని గదిని , ఏకశీల డిగ్రీ కాళాశాలలోని స్టాగ్ రూమ్, సామాగ్రి పంపిణీ ప్రదేశాన్ని, రిసెప్షన్ కేంద్రాలను అబ్జర్వర్ పరిశీలించారు. పోలింగ్ జరిగే అన్ని పోలింగ్ స్టేషన్లలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ఎన్నికల మెటిరీయల్ పంపిణీకి ముందస్తుగా రిసెప్షన్ కౌంటర్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరుపుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, మెటిరీయల్ పంపిణీ కేంద్రాల్లో సమస్యలు రాకుండా ఏర్పట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు సాధారణ పరిశీలకులు సూచించారు, అలాగే పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి మాతృ నాయక్, జనగామ మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.



గాంధీ కి నివాళులు అర్పిస్తున్న నాయకులు

## కొమురవెల్లిలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 30(ప్రభాత ఉదయం):**

కొమురవెల్లి మండల కేంద్రంలో జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ అహింసను ఆయుధంగా, సత్యాన్ని మార్గంగా చేసుకొని భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహానీయుడు మహాత్మాగాంధీ అని, వారి జీవితం మనకు ధైర్యం, సహనం, మానవత్వం నేర్పిన అమూల్యమైన పాఠమని, గాంధీ ఆదర్శాలను మన జీవితాల్లో ఆచరించడమే వారికి నిజమైన నివాళి అన్నారు.గాంధీ జీ వర్ధంతి, 'అమరవీరుల సంస్మరణ దినం' సందర్భంగా దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన వీరులను స్మరించుకున్నారుఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, కొమురవెల్లి టౌన్ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ బత్తిని నరసింహులు గౌడ్, దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య యాదవ్, మండల బిసి సెల్ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు, కొమురవెల్లి 10 వ వార్డు మెంబర్ మహాదేవుని శేషు, యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ లు ఉప్పల వంశీ,యేనిశెట్టి కిరణ్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మహేష్, లెనిన్ నగర్ వార్డు సభ్యులు రాకం ప్రభాకర్, కోల్ బాయ్ కనకయ్య, లింగంపల్లి సురేష్,వడ్దూరి రవి, లింగంపల్లి బాల్ నర్సయ్య, లింగంపల్లి మహేష్, గజ్జె తిరుపతి, మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత లేని 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

**కూకట్ పల్లి, జనవరి 30 (ప్రభాత ఉదయం)**



కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో సిఐటియు నాయకులు సమ్మె నోటీసులు కంపెనీలలో శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ మల్కాగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా చేసి, కార్మికుల నట్టేటముంచేసే నాలుగు లేబర్ కోర్టులను తీసుకువస్తుందని, వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత లేదు, పర్మినెంట్ ఉద్యోగం ఊసే లేదు, యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా కార్మికులను మోసం చేస్తూ యాజమాన్యాలకు కార్మికుల శ్రమను దోచుకునే విధంగా నాలుగు నల్ల చట్ట లేబర్ కోడ్ లను ను కార్మిక వర్గం అంతా వ్యతిరేకించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 12 తేదీన జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు. స్కీం వర్కర్లకి ఫిక్స్ వేతనం రూ.18000 ఇవ్వాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులలా గుర్తించాలని డిమాండ్ చేశారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కూడా తీసుకువస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా స్వాతంత్రం రాక ముందు నుంచే కార్మికులకు చట్టాలు ఉన్నాయి. అలాంటి చట్టాలను రద్దు చేస్తూ కార్మికులను బానిసలుగా చేసే ప్రయత్నం బిజెపి కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా దేశంలోనే కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు కలిసి సమ్మె చేస్తున్నాం. ఈ సమ్మెలో ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని, విద్యుత్ సవరణ చట్టం 2025, విత్తనాల సవరణ చట్టం, ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం 60%, రాష్ట్ర ప్రభుత్వం 40% ఇవ్వాలని చట్టం మార్పు చేస్తూ విబీ జీ రాం అని చట్టం చేశాడు. గతం లో 90%, రాష్ట్ర ప్రభుత్వం 10% ఇచ్చేలా ఉండే అదే కష్ట తరం తో ఉపాధి హామీ పథకం నడుస్తుంటే, దాని నీరుగారిచే విధంగా కేంద్ర బీజేపీ మార్పు చేశారు. ఇది ముమ్మాటికీ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశంలో కార్పొరేట్ శక్తులకు, యాజమాన్యాలకు అనుకూలమైన చట్టాలు చేస్తున్నాడు. కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని కార్మికులు, ప్రజలు ఈ సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.రాములు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ వెలసిన దుకాణం

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 30(ప్రభాత ఉదయం)**



కేటిదొడ్డి మండల మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 22లో గల ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా రేకుల షెడ్డుతో షాపును ఏర్పాటు చేశారు. రోడ్డుకు ఇరువైపుల అక్రమంగా దుకాణాలు , దాబాలు ఏర్పాటు చేసిన చర్యలు చేపట్టడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.






### చివరిరోజు ప్రశాంతంగా

## ముగిసిన పురపాలక నామినేషన్ల ప్రక్రియ

### జిల్లా ఎస్ పి శ్రీనివాసరావు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 30(ప్రభాత ఉదయం)**

జోగులాంబ గద్వాల జిల్లాలో గద్వాల, అయిజ, అలంపూర్ మరియు వడ్డేపల్లి పురపాలక సంస్థలకు 2026,ఫిబ్రవరి 11న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో మూడు రోజులపాటు పురపాలక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ జరుగుతుండగా, శుక్రవారం చివరి రోజు కావడంతో పెద్ద మొత్తంలో నామినేషన్ల ప్రక్రియ జరిగిందని, నామినేషన్ల ప్రక్రియ అంత కూడా ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిసిందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలిపారు.గద్వాల, అయిజ, అలంపూర్ , వడ్డేపల్లి పురపాలక సంస్థల పరిధిలో నామినేషన్ల స్వీకరణలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా నామినేషన్ కేంద్రాల వద్ద పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి, నిరంతర పర్యవేక్షణ నిర్వహించడంతో అభ్యర్థులు , ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం శాంతియుతంగా సాగేందుకు అభ్యర్థులు మరియు ప్రజలు పూర్తి స్థాయిలో పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.




## భారత రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### తాల్క రాములు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ సర్కిల్ ) జనవరి 30 ( ప్రభాత ఉదయం ):-**


భారత రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తాగుతా రాములు అన్నారు. శుక్రవారం రెవిన్యూ అధికారులు పౌర హక్కుల దినోత్సవం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ కీసర డివిజన్ సభ్యులు తాల్కరాములు తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ కావ్య రెడ్డి పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాల్క రాములు మాట్లాడుతూ ప్రతి నెల 30 వ తేదీన భారత రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశాల మేరకు అధికారులు ఎస్సీ ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంతో పాటు చట్టాలు సంక్షేమ పథకాలపై అధికారులు సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీల పిల్లలు గురుకుల పాఠశాలలో చేర్పించి వారికి మంచి విద్యను అందించాలని చెప్పారు. ఎస్సీ ఎస్టీ పిల్లలకు వారికి కావలసిన ఏర్పాట్లు తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జి పి ఓ శ్రావణ్, జహీరుద్దీన్, మైసయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## ఆదముల్ల భీమేష్.. గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జనవరి 30 ( ప్రభాత ఉదయం)**

పట్టణంలోని వార్డు నంబర్ఉ6, వెంకటాద్రిపేటకు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త ఆదముల్ల భీమేష్ తమ అనుచరులతో కలిసి శుక్రవారం స్వచ్ఛందంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని నిర్మల్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో బీఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని పేర్కొన్నారు. ముఖ్యంగా నిర్మల్ పట్టణ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయని తెలిపారు.రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో గులాబీ పార్టీ జెండా ఎగరాలన్న లక్ష్యంతో మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు ఏకమవుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఆదముల్ల భీమేష్ లాంటి సామాజిక సేవకులు పార్టీలో చేరడం బీఆర్ఎస్ బలాన్ని మరింత పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుకొండ రాము, రాజేందర్ నయ్యుం తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పార్టీలో చేరిన ఆదముల్ల భీమేష్ గారు మాట్లాడుతూ, ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు తనను ఆకర్షించాయని తెలిపారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకత్వంలో నిర్మల్ పట్టణ అభివృద్ధికి తాను తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.



## ఇచ్చోడలో సివిల్ డే అవగాహన కార్యక్రమం

**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల ప్రతినిధి :జనవరి 30 ( ప్రభాత ఉదయం )**

మండల కేంద్రంలో సివిల్ డే (పౌర హక్కుల రక్షణ చట్టం) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ స్టేట్ సెక్రెటరీ ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి అన్నెల లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, కులం, మతం, వర్గం, లింగ వివక్ష లేకుండా అందరూ చట్టం ముందు సమానులేనని తెలిపారు. పౌర హక్కుల రక్షణ చట్టం ద్వారా సమాజంలో జరుగుతున్న వివక్షను నిర్మూలించి బాధితులకు న్యాయం అందించడమే లక్ష్యమని అన్నారు.ఎవరైనా వివక్షకు గురైతే భయపడకుండా పోలీసు శాఖను లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉంటేనే హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఎమ్మార్వో, స్థానిక ఎస్ఐ వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు , గ్రామస్తులు పాల్గొన్నారు. పౌర హక్కుల పరిరక్షణకు అందరూ కలిసి కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.



## జాతిపితకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు, జనవరి 30 (ప్రభాత ఉదయం):**

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని గాంధీ థీమ్ పార్కులో గల గాంధీ మహాత్ముడి కాంస్య విగ్రహానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. భవిష్యత్తు తరాలకు మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో మహాత్ముడి విగ్రహాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, డాక్టర్ నర్ర బిక్షపతి పటేల్ పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న సీనియర్ పాత్రికేయులు

**కూకట్ పల్లి, జనవరి 30 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లో వెలసిన సమ్మక్క సారలమ్మ ను సీనియర్ పాత్రికేయులు, శ్రీనివాస్ రెడ్డి పంతం వెంకటేశ్వర్లు, కుల్ల రాజు,లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు రమేష్ యాదవ్, కమిటీ సభ్యులు పాత్రికేయులకు శాలువాతో సన్మానించి ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బాగుండాలని సమ్మక్క, సారలమ్మలను కోరుకున్నారు. కాకతీయుల వంటి రాజులతో కొట్లాడిన వనదేవతలు సమ్మక్క, సారలమ్మలు అని కొనియాడారు. వారి జాతి కోసం నిలబడి కొట్లాడిన వీరవనితలు అని అన్నారు.గోవింద రాజు, పడిగిద్ద రాజుల వంశంలో గొప్ప సైనికులు గా పనిచేసేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క, సారలమ్మ ఆలయ సభ్యులు అక్కిరెడ్డి, బీజేవైఎం నాయకులు సాయికుమార్, దేవాలయ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్‌లో చేరి నామినేషన్

## దాఖలు చేసిన కాజిపల్లి మాజీ ఉప సర్పంచ్

**నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

**పటాన్ చెరు, జనవరి 30 (ప్రభాత ఉదయం):**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీలలో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ వరకంటి బాలమణి ఆంజనేయులు యాదవ్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, గడ్డపోతారం మాజీ సర్పంచ్ అశోక్ సమక్షంలో పార్టీలో చేరగా కాంగ్రెస్ కండువా కప్పి ఆయనను ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గడ్డపోతారం ఆరో వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా నాయకులతో కలిసి మాజీ ఉపసర్పంచ్ బాలమణి ఆంజనేయులు యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గడ్డపోతారం మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభ్యర్థుల విజయానికి అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లారం డివిజన్ నాయకులు వెంకటయ్య, రాజగోపాల్, యువజన నాయకులు అబ్దుల్ బషీర్, మాజీ వార్డు సభ్యుడు భాస్కర్, గడ్డపోతారం మున్సిపల్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



### క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు

## శారీరక దారుఢ్యాన్ని పెంపొందింపజేస్తుంది

**తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్**

**కూకట్ పల్లి, జనవరి 30 (ప్రభాత ఉదయం)**

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందింప జేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ అన్నారు. ఈనెల 27, 28 తేదీలలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఇందిరా గాంధీ ఎన్ ఎస్ యు ఐ స్పోర్ట్స్ మీట్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు బడ్జెట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాక్సన్ ఇంటర్నేషనల్ స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించిన పోటీలలో క్రికెట్ విన్నర్ గా బచ్ పన్ స్కూల్ చింతల్, రన్నర్ గా గౌతమి టెక్నో స్కూల్ ఐడిపిఎల్, కబడ్డీలో బాలురు విన్నర్ గా నార్త్ సిటీ హై స్కూల్ సూరారం, రన్నర్ లిటిల్ ఛాన్స్ స్కూల్ అయోధ్య నగర్, కబడ్డీ బాలికలు విజేతలు సీఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ సూరారం, లిటిల్ ఛాన్స్ స్కూల్ అయోధ్య నగర్, కొక్కో బాలురు, విన్నర్స్ సిరి ఫ్యూచర్ స్కూల్ సూరారం, రన్నర్స్ నార్త్ సిటీ హై స్కూల్ సూరారం, కొక్కో బాలికలు, విన్నర్స్ సీఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ సూరారం, రన్నర్స్ త్రివేణి టాలెంట్ స్కూల్ చింతల్, ప్రతి సంవత్సరం ఎన్ఎస్యుఏ ఆధ్వర్యంలో క్రీడాలు నిర్వహిస్తున్న గొల్ల జాను కళాశాల, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మేధావులు పలు రాజకీయ నాయకులు అభినందించారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ కోసం మినీ సీవరేజ్ మాస్టర్ ప్లాన్

**భవిష్యత్ సీవరేజ్ అవసరాలకు తగ్గట్లుగా ప్రణాళిక రూపొందించాలిలి**

**నానక్ రాం గూడ, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాల్లో పర్యటన**

**ముఖ్యమంత్రి ఆదేశాలతో ఎండీ అధికారులతో కలిసి పరిశీలన**

హైదరాబాద్, జనవరి 30 (ప్రభాత ఉదయం)



శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నానక్ రాం గూడ, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలో సీవరేజ్ సిస్టమ్ ను మెరుగుపరచడానికి, ట్రంక్ మెయిన్లను అభివృద్ధి చేయడానికి మినీ సీవరేజ్ మాస్టర్ ప్లాన్ రూపొందించాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో గచ్చిబౌలి, నానక్ రాం గూడ, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలను ఎండీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా.. అధికారులతో ఈ ప్రాంతాల్లో ప్రస్తుతానికి ఉత్పన్నం అవుతున్న మురుగు, ఇప్పటివరకు ఉన్న సీవరేజ్ లైన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు అవసరాలను బట్టి సీవరేజ్ లైన్లను, ట్రంక్ మెయిన్ల అభివృద్ధికి మినీ సీవరేజ్ ప్లాన్ లను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇప్పటికే ఈ ప్రాంతంలో ఉన్న నాలాలు, వాననీటి కాలువలు, ట్రంక్ మెయిన్ల వివరాలను సేకరించి అధ్యయనం చేయాలని సూచించారు. అలాగే, మూసీ , ఇతర సమీప చెరువుల్లో మురుగు చేరి కలుషితం కాకుండా వర్షపు నీటి కాలువలనుంచి మురుగునీటి పైపు లైన్లను వేరుచేసి 2047 మాస్టర్ ప్లాన్ ఆధారంగా సీవరేజ్ ట్రంక్ మెయిన్లు, సబ్ సీవరేజ్ లైన్ల నిర్మాణంకోసం ప్రతిపాదనను సమర్పించాలని అన్నారు. దీనికై ఓ అండ్ ఎం, ఎస్టీపీ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. దీంతోపాటు నానక్ రాం గూడ ఎస్టీపీ క్యాచ్ మెంట్ ప్రాంతాల్లో ఉత్పన్నమయ్యే మురుగును అంచనావేసి భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఎస్టీపీ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎస్టీపీ విభాగ అధికారులకు సూచించారు. గచ్చిబౌలి నుంచి కోకపేట్ పరిసర ప్రాంతాల్లో ఉత్పన్నం అవుతున్న మురుగును కోకాపేట ఎస్టీపీకి తరలించి.. శుద్ధి చేయడానికి సీవర్ ట్రంక్ మెయిన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సమర్పించాలి అధికారులను కోరారు. అలాగే కోకపేట్ దిగువనున్న ప్రాంతాలోని మురుగును సమీపంలోని చిత్రపురి, ఇబ్రహీం చెరువు ఎస్టీపీకి మళ్ళించడానికి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అంతకుముందు నానక్ రాం గూడలోని 4.5 ఎమ్మెల్డీల సామర్థ్యం కలిగిన ఎస్టీపీని సందర్శించారు. మురుగుశుద్ధి ప్రక్రియను పరిశీలించిన ఎండీ..ఎస్టీపీ సామర్థ్యం, శుద్ధి నీటి నాణ్యత తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీప ప్రాంతాల్లోని ఉత్పన్నమయ్యే మురుగును ఈ ఎస్టీపీలో శుద్ధి చేసే సామర్థ్యం ఉందా..? లేకుంటే సామర్థ్యం పెంచడానికి, కొత్త ఎస్టీపీ నిర్మించడానికి సాధ్యసాధ్యాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్టీపీ కార్యాలయం సందర్శించిన ఎండీ అన్నీ ఎస్టీపీల మురుగుశుద్ధి వివరాలను, గణాంకాలను ఎప్పటికప్పుడు నమోదుచేయడానికి ప్రత్యేకమైన యాప్ ను రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. దీనివల్ల ఎక్కడినుంచి అయినా వివరాలను తెలుసుకునే వెసులుబాటు ఉంటుందని అన్నారు. నానక్ రాంగూడ ఎస్టీపీలో శుద్ధి చేసిన నీటిని గోల్ఫ్ కోర్టులో వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అందుకు ఓఆర్ఆర్ వెంట శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడానికి పైప్ లైన్ నిర్మించడానికి డీపీఆర్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ పైప్ లైన్ తో ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న గార్డెనింగ్ కి శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడానికి సంబంధించిన అధికారులతో మాట్లాడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీజీఎంలు పద్మజ, వాస సత్యనారాయణ, జీఎం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌కు ఓటు వేయాలి







**గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం: బీజేపీ నాయకులు**

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 30(ప్రభాత ఉదయం)

గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో మన గెలుపు గద్వాల మలుపు అని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి అన్నారు. గద్వాల మున్సిపాలిటి నామినేషన్ల ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి నేతృత్వంలో శుక్రవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గద్వాల మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీచేస్తున్న మొత్తం 37 మంది కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొని పట్టణ వీధుల్లో సందడి చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గద్వాల పట్టణ సర్వతోముఖాభివృద్ధి కేవలం అధికార పార్టీ కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. “మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు సాధించుకుని పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకోగలమని,ప్రతిపక్ష పార్టీలకు ఓటు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుంది అని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్‌రెడ్డి, జి.వేణుగోపాల్, 37వార్డుల అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం: బీజేపీ నాయకులు**

గద్వాలలో అభివృద్ధి కొనసాగాలంటే..అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామని బీజేపీ నాయకులు అన్నారు. శుక్రవారం నామినేషన్ ల ప్రక్రియలో భాగంగా గద్వాలలో బీజేపీ అభ్యర్థుల నామినేషన్ ర్యాలీ మున్సిపాలిటీ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో బీజేపీ ఎన్నికల ఇంచార్జీ బాబురెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, యువ నాయకురాలు డీకే స్నిగ్ధారెడ్డి అయా వార్డుల అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలపై గత 75 సంవత్సరాల నుండి ప్రజలను మోసం చేస్తూ అభివృద్ధికి దూరంగా ఉంచారని వారి పాలనలో నేటికీ ఇండ్లు కూడా ఇవ్వలేదని నరేంద్ర మోడీ వాళ్ళని ప్రజలు అభివృద్ధి పతంలో నడుస్తున్నారని అని అన్నారు ప్రజలను కోరారు . కాంగ్రెస్ బిఆర్ఎస్ వల్ల అభివృద్ధి జరగదని ఒకసారి మాకు అవకాశం ఇస్తే గద్వాల రూపురేఖలే మారుస్తామని అన్నారు. గద్వాలలోని ,37వార్డులలో బిజెపి పార్టీ అన్ని వార్డులో పోటీ చేస్తుందని గెలిపించాలని ప్రజలను కోరారు.



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం: ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట , జనవరి 30(ప్రభాత ఉదయం)


మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించటానికి ప్రజలు ఎంతో ఆసక్తిగా ఉన్నారని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జిఎంఆర్ అన్నారు. కొత్తకోట పట్టణ కేంద్రంలో మున్సిపల్ వార్డు సభ్యుల నామినేషన్ల సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ ఆధ్వర్యంలో భారీ జన సందోహం మధ్య కొత్తకోట శ్రీశ్రీశ్రీ అంభా భవాని మాత ఆలయంలో పూజా కార్యక్రమం అనంతరం కొత్తకోట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నామినేషన్ ర్యాలీలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.



# దేశం కోసం గాంధీజీ చేసిన సేవలను మరువరాదు: పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ నియోజకవర్గం ) జనవరి 30 ( ప్రభాత ఉదయం):-

దేశం కోసం గాంధీజీ చేసిన సేవలను మరువరాలను కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉప్పల్ లో గాంధీ వర్ధంతి వేడుకలను ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ వార్డు ఆఫీస్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందముల పరమేశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ రాజేందర్ బజార్ జగన్నాథ గౌడ్, ఈగ అంజనేయులు తెల్కల మోహన్ రెడ్డి, ఆగం రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ,



తుమ్మల దేవి రెడ్డి, భూసం రఘునాథ రెడ్డి, సల్లా ప్రభాకర్ రెడ్డి, గౌరిగే మహేష్, ఖాజా మౌలాన్, పూజారి హనుమంతు, సుమన్ రెడ్డి, బాబు, జావేద్, విజయ్ కుమార్, జంగయ్య, అన్వర్, అఫ్జల్, వహీద్,మెహన్ నాయక్, నాగారం వెంకటేష్, రాములు, నాగూర్ బాషా, తిరుపతి, బీరప్ప, భాస్కర్ రెడ్డి, బోడిగే మల్లేష్, ప్రశాంత్ రెడ్డి, శివ గౌడ్ రంగుల శేఖర్, ముదిరాజ్ , సాయి,చంద్ర శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీచైర్మెన్‌గా సోమ శ్రీనివాస్ గుప్త

రాజేంద్రనగర్,జనవరి30(ప్రభాత ఉదయం)

శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అభివృద్ధికి నూతన కమిటీ తరపున పని చేయడం జరుగుతుందని నూతన చైర్మెన్ సోమ శ్రీనివాస్ గుప్త అన్నారు. శుక్రవారం కాటేదాన్,మైలార్ దేవ్ పల్లి టీఎన్జీవోఎస్ కాలనీలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నూతన చైర్మెన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీ ప్రధాన కార్యదర్శి విరబొమ్మ సురేష్ గుప్తా,కోశాధికారి ఏదిరై సత్యనారాయణ గుప్తా,వర్కింగ్ ప్రెసిడెంట్ అర్థం శ్రీనివాసులు గుప్తా,వ్యవస్థాపకులు సిరంగి బుచ్చయ్య గుప్తా,తాజా మాజీ చైర్మెన్ అర్థం లక్ష్మయ్య గుప్తా,ట్రస్ట్ సభ్యులు ఓరుగంటి భద్రయ్య గుప్తా,పానుగంటి శేఖర్ గుప్త,సోమ అశోక్ గుప్తా,కలకొండ రామ లింగయ్య గుప్తా,గుడిపల్లి శేఖర్ గుప్తా,ఎదిరై శ్రీనివాసు గుప్తా,జీ.నర్సింహా గుప్తా,బొమ్ము సంతోష్ గుప్తా,మాదురి హరీష్ గుప్తాలు పాల్గొని ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ...ఆలయ అభివృద్ధే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నామన్నారు. ఈ మేరకు కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేస్తున్నట్లు వివరించారు.

# కౌశిక్ రెడ్డి మీద పోలీసుల దౌర్జన్యాన్ని ఖండించిన మాజీ కౌన్సిలర్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్

రాజేంద్రనగర్,జనవరి 30(ప్రభాత ఉదయం)



బీఆర్ఎస్ నాయకుల మీద కాంగ్రెస్ సర్కార్ దౌర్జన్యం హద్దులు మీరుతోందని మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన స్వగ్రామం వీణవంకలో జరిగే సమ్మక్క,సారలమ్మ జాతరలో పాల్గొనకుండా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌషిక్ రెడ్డిని పోలీసులు అకారణంగా నిర్బంధించడం,వారి కుటుంబసభ్యుల పట్ల దురుసుగా ప్రవర్తించడం రాష్ట్రంలో సాగుతున్న అరాచక,నిర్బంధ పాలనకు నిదర్శనమన్నారు. కౌశిక్ రెడ్డి మీద పోలీసుల దౌర్జన్యాన్ని ఎస్.వెంకటేష్ ఖండించారు. ప్రజా సమస్యల మీద నిత్యం పోరాడే నాయకులను మీ నిర్బంధాలతో,అక్రమ కేసులతో భయపెట్టలేరని ఆయన పేర్కొన్నారు. వీణవంకలో వన దేవతలు శ్రీ సమ్మక్కఉసారలమ్మ తల్లుల ఆశీస్సులు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు కలగాలని భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించేందుకు వెల్లినహుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కొబ్బరికాయ కూడా కొట్టనివ్వకుండా పోలీసులు అరెస్ట్ చేశారు.



# పురపాలక ఎన్నికలపై అడిషనల్ డీజీ మల్టీజోన్-2 సమీక్ష ఎస్పీలకు కీలక ఆదేశాలు

పురపాలక ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అడిషనల్ డీజీ, డి.ఎస్. చౌహన్, ఐపిఎస్., మల్టీజోన్ఉ×× గారు శుక్రవారం అన్ని జిల్లాల ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ (విసీ) ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణపై పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్లు, ప్రచారం, పోలింగ్ మరియు కౌంటింగ్ దశల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అక్రమ మద్యం, నగదు పంపిణీపై కఠిన నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు విషయంలో ఎక్కడా సడలింపు ఉండరాదని స్పష్టం చేస్తూ, ప్రతి జిల్లాలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని కాపాడాలని ఎస్పీలకు సూచించారు. ఈ సందర్భంగా జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాసరావు, ఐపిఎస్., గారు మాట్లాడుతూ... పురపాలక ఎన్నికల సందర్భంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి అడిషనల్ డీజీ, మల్టీ జోన్-×× గారికి వివరించారు. అలాగే ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గారి తో పాటు అదనపు. ఎస్పీ కె. శంకర్, ఎలక్షన్స్ సెల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఎస్సై కె.టి.మల్లేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# జోరుగా నామినేషన్ల ప్రక్రియ

**ర్యాలీలతో తరలివచ్చిన నేతలు**

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 30(ప్రభాత ఉదయం)

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గద్వాల జిల్లాలోని గద్వాల, అయిజ, వడ్డేపల్లి, అలంపూర్ మున్సిపాల్ ఎన్నికలు హైప్ ను క్రియేట్ చేస్తున్నాయి. చైర్మన్ పీఠాన్ని దక్కిం చుకుని మున్సిపాలిటిల పై జెండాను ఎగరేయాలనే పట్టుదలతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు పోటాపోటీగా వ్యూహాత్మంగా అభ్యర్థులను బరిలో దింపుతున్నాయి. నాలుగు మున్సిపాలిటి పరిధిలోని నామినేషన్ కేంద్రాల వద్ద నామినేషన్ల ప్రక్రియ కోలాహలంగా మారింది. శుక్రవారం నామినేషన్ల ప్రక్రియకు చివరి రోజు కావడంతో అన్ని పార్టీలకు చెందిన అభ్యర్థులు ర్యాలీగా తరలివచ్చి నామపత్రాలు సమర్పించారు. అభ్యర్థులు ర్యాలీలు, బల ప్రదర్శనతో నామినేషన్ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. నామినేషన్ల దాఖలకు శుక్రవారం ముగింపురోజు కావడంతో గద్వాల, అలంపూర్, వడ్డేపల్లి, అలంపూర్ మున్సిపాలిటి కేంద్రాలు కిటకిటలాడాయి.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608